# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం


శనివారం,జనవరి,11,2025 | పేజీలు : 8


## జహీరాబాద్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జహిరాబాద్ జనవరి 10(ప్రజాదర్బార్) జహీరాబాద్ పట్టణంలో శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఎ సాయి చరణ్,ప్రారంభించ్చారు. ఈ సమావేశంలోమాట్లాడుతు రైతులు కందుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ దళారులను నమ్మి మోసపోరాదని ప్రభుత్వం మద్దతు ధరకు మార్కెట్ లో కనుగొలు చేస్తుందనిఎవరు బయపడవసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు కండెం సుజాత,శేఖర్, వంశీ,జాపార్, కిషన్ రాథొడ్,మల్లరేడ్డి,రైకోడ్ నర్సింహులు

# పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదని ప్రేమ జంట ఆత్మహత్య








మునిపల్లి, డిసెంబర్10, ప్రజాదర్బార్ : – గత ఒకటిన్నర సంవత్సరాల నుంచి ప్రేమించుకుని పెళ్లి చేసుకుందామని అనుకున్న ఓ ప్రేమ జంటకు వారి ఇరువురు కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదని మనస్థాపానికి చెందిన ఓ ప్రేమ జంట మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో గల హరిత రెస్టారెంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామానికి చెందిన కర్పే ఉదయ్ కుమార్ (24) (మిరపకాయల) వ్యాపారి , అదే గ్రామానికి చెందిన మంగలి రోహిత (20) నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతుంది. అయితే వీరు గత ఒకటిన్నర సంవత్సరాల క్రితం నుంచి ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడంతో గత సంవత్సరం క్రితం ఒకరి వద్దకు ఒకరు రాకుండా ఒప్పందం కుదుర్చుకున్నారు. అయినా ఆ ప్రేమజంట వినకుండా తమ ప్రేమను కొనసాగిస్తూ వచ్చారు. మళ్లీ ఇటీవల ఇరి కుటుంబాల మధ్య చిన్నపాటి గొడవలు జరిగాయి. దీంతో తమ ప్రేమ జంటకు పెళ్లి చేయ బోరేమోనని తెలుసుకున్న ఆ జంట గురువారం రాత్రి మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో గల హరిత రెస్టారెంట్ లో ఓ రూమ్ అద్దెకు తీసుకొని బస చేశారు. కాగా రాత్రికి రాత్రి వారి మధ్య ఏం జరిగిందో ఏమో కానీ ఉదయం అదే రూమ్ లో ఫ్యాన్ కు ఉరివేసుకొని కనిపించారు. ఈ విషయాన్ని రెస్టారెంట్ సిబ్బంది మునిపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్, ఏఎస్ఐ యేసయ్య లు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. హరిత రెస్టారెంట్ మేనేజర్ సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

## పీర్జాదిగూడ రెండవ డివిజన్ అభివృద్ధికి నిదులు కేటాయింపు

### - సమస్యలపై కార్పొరేటర్ సుభాష్ నాయక్ ప్రత్యేక దృష్టి

మేడిపల్లి,జనవరి10(ప్రజాదర్బార్) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో సాదారణ సర్వసభ్య సమావేశం నగర మేయర్ అమర్ సింగ్ అద్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ డివిజన్లోని సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా చర్చించి 2వ డివిజన్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సాయిరాం కాలనీ, ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీకి కలిపి డ్రైనేజీ,సిసి రోడ్డు నిర్మాణానికి కు 34 లక్షల రూపాయలు, కాకతీయ నగర్ కాలనీ గణేష్ మండపం నుండి ధరణి కాలనీ 40 ఫీట్ రోడ్ వరకు సీసీ రోడ్డుకు గాను 40 లక్షల రూపాయలు,ధరణి కాలనీకి డ్రైనేజీకి 15 లక్షల రూపాయలు,బాపూజీ నగర్ కాలనీకి



వీకర్ సెక్షన్ క్రింద మంచి నీటి సౌకర్యార్థం నూతన మంచినీటి పైప్లైన్ నిర్మాణం 10 లక్షల రూపాయలు ,భారీ వర్షాలకు 2వ డివిజన్ ప్రజలు పడుతున్నటు వంటి బాధలను గమనించి ఎస్ ఎన్ డి పి పనులకు గాను మూడు డివిజన్లకు కలిపి 3 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు

## చేవెళ్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు

చేవెళ్ల జనవరి 10( ప్రజా దర్బార్ ): వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని చేవెళ్ల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం మైన చేవెళ్లలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం తెల్లవారుజామున నుంచి భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణ గోవింద నామస్మరణతో మారమోగింది. చేవెళ్ల నియోజకవర్గ వ్యాప్తంగా వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వారంలో వెళ్లి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారు జాము నుంచి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వైకుంఠ ఏకాదశి ప్రయుక్తంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. నారాయణుడి నామస్మరణలతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగాయి. ఇందుకు తగినట్లుగా ఆలయ అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారం ద్వారా విష్ణువును దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. స్వామి వారు ధూప మంజరల మధ్య భక్తులకు దర్శనమిచ్చారు.



# అయ్యప్ప ఆలయ చైర్మన్ మాధవశంకర్ ఇరుముడి కార్యక్రమం



ప్రజాదర్బార్ (నర్సంపేట)10 జనవరి :స్థానిక నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ అర్చకులు ఫ్రాన్స్ సతీష్ తివారి పూజ నిర్వాహణలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఇరుముడి స్వీకరించడం జరిగింది. 45 రోజులు మాల దీక్షలో ఆలయం నందు తెలంగాణ స్టేట్ పలు జిల్లాల గ్రామాల నివాసితులు ఇతర దేశాల యందు అనేక విధాలుగా ఉన్న భక్తులు మన తెలంగాణ రాష్ట్రం జిల్లాల గ్రామాల భక్తులకి మాలదర స్వాములకు అనేక దాతలుచే 43 రోజులు మహా అన్నదానం నిర్వహించారు. పడిపూజలు పల్లి వేట పంభరట్టు శబరిమలైను తలపిస్తూ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బందిచే విజయవంతంగా ముగించుకొని ఈరోజున ఇరుముడి స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శింగిరికొండ ఆండాలమ్మ, రజని శీతల్, మాదరాపు చంద్రశేఖర్ గుప్తా, దోమకుంట్ల సదానందం, సింగిరికొండ రామ్ రాజ్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, వజినే పెల్లి వెంకటేశ్వర్లు శారద, శ్రీనివాస్, చెంచారావు మల్యాల రాజు, దేశి రాము, లచ్చమ్మ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూచన్నల్లి పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు



మర్పల్లి జనవరి10(ప్రజాదర్బార్): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని బూచంపల్లి బాల బాలికలకు గురువారం నాడు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి మరియు, కన్సోలేషన్ బహుమతి కూడా ఇవ్వబడుతుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు మధు నా చారి, ప్రేమ్ కుమార్ గౌడ్, పుష్ప టీచర్, అలాగే ఇతర టీచర్లతో పాటు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య ప్రేమ్ కుమార్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత జీవితానికి రక్ష

## ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్




షాద్ నగర్ 10 జనవరి (ప్రజాదర్బార్):– రహదారి భద్రత–జీవితానికి రక్ష హెల్మెట్ ధరించి ప్రయాణం చేయండి.సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండనే నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిస్తున్నారు మన ట్రాఫిక్ పోలీసులు..జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన సదస్సు శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ హాల్లో స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహోత్సవాల పై ట్రాలీ మరియు ట్రాక్టర్,ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిసిపీ మాట్లాడుతూ...ప్రమాదంలో మరణించే వాళ్లలో ఎక్కువగా తక్కువ ఆదాయం ఉండి మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వాళ్ళే ఉన్నారని గుర్తు చేశారు. ఎల్.సి. నాయక్ మాట్లాడుతూ...మనిషి ప్రాణం చాలా ఖరీదు కాబట్టి రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు కచ్చితమైన రూల్స్ పాటిస్తూ వెళ్లాలని కోరారు. ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ప్రతి ఒక్కరు బాధపడాల్సిన అవసరం ఉంటుందన్నారు...వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచించారు .హెల్మెట్ ధరించడం , సీటుబెల్ట్ పెట్టుకోవడం,మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని, అలాగే చిన్నారులు,పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ.రవీందర్ నాయక్ సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు,అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మరిపెడ హైస్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు




మరిపెడ ప్రజాదర్బార్ జనవరి 10:– మరిపెడ ఉన్నత పాఠశాలలో ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ముందస్తు గా తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆటస్థలంలో గాలిపటాల పోటీలు నిర్వహించారు. తదుపరి గాలిపటాల ఎగరవేతలో ప్రథమ బహుమతి రాకేష్, ద్వితీయ బహుమతి ఆఫ్రిద్, తృతీయ బహుమతి రెహమాన్ అలాగే ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి అనూష శరణ్య, ద్వితీయ బహుమతి సాయి ప్రసన్న మానస, ఆఫ్రీన్ నందిని లకు తృతీయ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, అనిత, రాజకు మారి, మంజుశ్రీ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి అడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్

## - శాసన సభ్యులు రామారావు పటేల్



తానూర్, జనవరి 10 (ప్రజాదర్బార్) పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివని ముదోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ అన్నారు. తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండలం లోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ చేశారు .32 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకి చెందిన లబ్ధదా రులకు సి ఎం అర్ ఎఫ్ చెక్కులను అందించారు.తహశీల్దార్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ , తానూర్ పిఎస్ చైర్మన్ నారాయణరావు పటేల్ , మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు చిన్నారెడ్డి , బెల్తరోడ సర్పంచ్ సాయినాథ్ , సీనియర్ నాయకులు శివాజీ పటేల్ , కైలాష్, శేషరావ్, మారుతి ,సోమ్ నాథ్, దేవిదాస్ ఎల్లప్ప, ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు , సర్పంచులు ,ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్పల్లి డివిజన్ ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా అంగడి ధనుంజయ్

మెట్పల్లి జనవరి 10 (ప్రజా దర్బార్ ప్రతినిధి) జగిత్యాల జిల్లా మెట్పల్లిలో శుక్రవారం రోజున ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మెట్పల్లి డివిజన్ ఎరుకల హక్కుల పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యవర్గ పదవులకు ఏక గ్రీవ ఎన్నిక జరిగింది అధ్యక్షుడి గా అంగడి ధనుంజయ్,ముఖ్య సలహాదారులుగా అంగడి పురుషోత్తం,గౌరవ అధ్యక్షులు అంగడి పెద్ద పోశయ్య ,ఉపాధ్యక్షులులోకిని కిష్టయ్య ,అంగడి జంపయ్య. లోకిని మహేష్ ప్రధాన కార్యదర్శిగా కండ్లి లక్ష్మణ్ ,సహాయ కార్యదర్శి లోకిని రవీందర్ ,కోశాధికారి పాలకుర్తి లింగయ్య, ప్రచార కార్యదర్శి లోకిని సునీత్ కమిటీ సభ్యులు దశరథం ,ప్రసాద్, గంగారాం, కుమార్, రవీందర్, గంగ పోచయ్య, భూమయ్య, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు



.ఎన్నికల కమిటీ సభ్యులుగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి .శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి శ్రీనివాస్ పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం తమ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు .

## మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియామక పత్రం అందుకున్న అవుసుల భవాని..



పెద్ద శంకరంపేట్(ప్రజా దర్బార్) జనవరి 10పెద్ద శంకరంపేట్.. హైదరాబాదులోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు చేతుల మీదుగా బుధవారం పెద్ద శంకరంపేట కు చెందిన అవుసుల భవాని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియామక పత్రం అందుకున్నారు.. అనంతరం అవుసుల భవాని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీత రావు ను శాలువా తో. బొకేతో సన్మానించారు.. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తన వంతు నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.. తనపై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..

పెద్ద శంకరంపేట(ప్రజా దర్బార్) జనవరి 10పెద్ద శంకరంపేట్... వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు.. పూజలు నిర్వహించారు.. ఆలయ ధర్మకర్త విగ్రా%శీ% శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. వేకువ జాము నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.. స్వామివారిని ప్రత్యేక అలంకరణలో.. ఆలయాన్ని వివిధ రకాల పూలతో అరటాకులతో. కొబ్బరి మట్టలతో..మామిడి కొమ్మలతో.. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అందంగా అలంకరించారు.. పేట ఎస్ఐ శంకర్.. మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్.. దాదిగారి గంగాధర్ .. గంగాధర్ గౌడ్.. మహంకాళి కృష్ణమూర్తి.. భూమేశ్వర్ గౌడ్.. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు..



# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి - జీవంజి దీప్తి -

నాచారం, 10 జనవరి, ప్రజాదర్బార్ ప్రతినిధి : విద్యా ర్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చి అందులో వారు విజయం సాధించే విదంగా ప్రోత్సహించాలని ప్రముఖ క్రీడాకారిణి అర్జున అవార్డు గ్రహీత జీవంజి దీప్తి అన్నారు. నాచారంలోని దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్లో గత రెండు రోజులుగా జరిగిన స్పోర్ట్స్ ఫిస్టా వేడుకలు శుక్రవారం ముగిసాయి. ఈ వేడు కలకు ముఖ్య అతిథులుగా ఇండియన్ పారా ఒలంపిక్ అథ్లెట్ అర్జున అవార్డు గ్రహీత జివాంజి దీప్తి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్, నేషనల్ పోలీస్ అకాడమీ మాజీ డైరెక్టర్ అరుణ బహుగుణ, రాజకీయ సామాజిక వేత్త రామ్మోహన్ రావు, పాఠశాల చైర్మన్ కె నవనీత రావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ రావు లు హాజరయ్యారు . స్పోర్ట్స్ ఫిస్టా వేడుకల సందర్భంగా విద్యార్థులు తమ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం వేడుకలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జివాంజి దీప్తి మాట్లాడుతూ.. విద్యార్థులకు నచ్చిన రంగంలో ప్రోత్స




హిస్తే అద్భుతాలు సాధిస్తారని తెలిపారు. విద్యతో పాటు విద్యార్థులకు తమకు నచ్చిన రంగంలో శిక్షణ ఇప్పించడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తమ లక్ష్యాన్ని సాధించేంతవరకు అలుపెరుగని పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నవనీత రావు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ రావు, పాఠశాల ప్రిన్సిపల్ సుమా మీనన్, కోర్ హెడ్ ఆపరే షన్ కిషోర్ కుమార్ రెడ్డి, హెచ్ ఆర్ మేనేజర్ శ్రీనాథ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

యాదాద్రి(బీబీనగర్) 10(ప్రజాదర్బార్) బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారంస్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, అర్చకులు సురేష్ శర్మ, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ లు భాష బోయిన పెంటయ్య, గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, బండమీది జంగయ్య గౌడ్, జల్లి అంజయ్య, వాకిటి రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు కడెం చంద్రశేఖర్, కనకపోయిన గోపాల్, కడెం సాయిలు, బత్తుల శ్రీనివాస్ గౌడ్, చీర ఐలయ్య, కడెం జంగయ్య, బొబ్బిలి అంజయ్య, బండమీ శ్రీరామ్, కడెం పాండు, ఉలిసి ప్రసాద్, వట్నాల వెంకటేష్, కడెం శ్రీకాంత్, ఆడెపు ఆంజనేయులు, ఉప్పల కృష్ణమాచారి, మంద శ్రీశైలం, కడెం రమేష్, బండమీది వేణు, ఎరుకల రవి గౌడ్, కురిమిండ్ల మహేష్, సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# గేమ్ చేంజర్ మూవీ ఒక మంచి మేసేజ్ ఉన్న మూవీ, ప్రతి ఒక్కరు చూడదగ్గ సినిమా

**- గేమ్ చేంజర్ మూవీ రికార్డులు బద్దలు కొట్టడం కాయం- అఖిల భారత చిరంజీవి యువత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, జనసేన నాయకులు రాజు నాయక్- గేమ్ చేంజర్ మూవీ విడుదల సందర్భంగా షాద్ నగర్ లో మెగా అభిమానుల సంబరాలు**

షాద్ నగర్ 10 జనవరి (ప్రజాదర్బార్):- గేమ్ చేంజర్ మూవీ ఒక్క మంచి మేసేజ్ ఉన్న మూవీ ప్రతి ఒక్కరు చూడదగ్గ సినిమా అని అఖిలభారత చిరంజీవి యువత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు జరుపుల రాజు నాయక్ అన్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ మూవీ విడుదల సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని రామకృష్ణ థియేటర్ లో అఖిల భారత చిరంజీవి యువత ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో మెగా అభిమానులు, టీం రామ్ చరణ్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. బ్యాండ్ మేళం తో స్టెప్పులేస్తూ టపాసులు కాల్చి రామ్ చరణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు డబ్బుకు లొంగకుండా మంచి నాయకున్ని ఎలా ఎన్నుకోవాలో ఈ మూవీలో స్పష్టంగా చూపించారని అన్నారు. రాజకీయ పార్టీలు డబ్బులు ఖర్చు పెట్టకుండా జీరో పాలిటిక్స్ ఎలా చేయాలో ఈ మూవీలో చూస్తే జనసేన పార్టీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గుర్తుకొస్తున్నారన్నారు. అధికారులు నిజాయితీగా ఉండి పని చేస్తే ఆ పవర్ ఎలా ఉంటుందో ఈ మూవీలో చూపించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ మూవీ చూడాలని మంచి మెసేజ్ ఉన్న మూవీ అని తెలిపారు. గేమ్ చేంజర్ మూవీ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. టీం రామ్ చరణ్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆశ్రాఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గేమ్ చేంజర్ మూవీ చూస్తే ప్రజల్లో మార్పు వస్తుందని మంచి నాయకున్ని ఎలా ఎన్నుకోవాలి ఈ మూవీలో చూపించారని ఇంత మంచి సినిమా తీసినందుకు



చిత్ర యూనిట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీశైలం శంకర్ నాయక్ పవన్ నాయక్ పరమేష్ శ్రీను సంతోష్ నాయక్ సిద్దు నాయక్ రవి చందు అఖిల్ రమేష్..అఖిల భారత చిరంజీవి యువత సంఘం నాయకులు, మెగా టీం, రామ్ చరణ్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాలలో ముక్కోటి శోభఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్







అల్వాల్, జనవరి 10 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణ పరిధిలోని వైష్ణవ దేవాలయాలు శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల ప్రాంగణాల వద్ద ఉత్తర ద్వార వైకుంఠ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అందులో భాగంగా టెంపుల్ అల్వాల్ లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమున, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్సై అంబికా గౌడ్, ఎస్సై సురేష్, నాయకులు చింతల మాణిక్య రెడ్డి, కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, లక్ష్మణ్, అనిల్ కుమార్, రాజిరెడ్డి, కార్తీక్, మహిపాల్ రెడ్డి, సూరి, ప్రశాంత్, తదితరులు ఉన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, సురేందర్, వెంకటరామిరెడ్డి, శివరామకృష్ణ, జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి, రాము, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్వాల్ హిల్స్ లోని ప్రసన్న వెంకటేశ్వర స్వామీ ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో భారతీయుడు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రావు, ట్రస్టీ సభ్యులు నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వెంకటాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అల్వాల్ లోని ఉమా చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో, మచ్చ బొల్లారంలోని గణపతి స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త నరహరి రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో అన్నదానం ఏర్పాటు చేశారు.



# పండుగ సీజన్లో ప్రత్యేక రైళ్లు



## - అదనపు రద్దీని తట్టుకునేందుకు ఈ ప్రత్యేక రైలు -సెలవులు పండుగల సీజన్లలో రైలు ప్రయాణికుల డిమాండ్లను తీర్చడానికి ఈ ప్రత్యేక రైళ్ళు







(ప్రజాదర్బార్ హైదరాబాద్):పండుగ సీజన్ అదనపు రెడ్డిని తగ్గించడానికి దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయిలో సంక్రాంతి ప్రత్యేక రైళ్లను నడపనుంది. మొదటి నుంచి కూడా దక్షిణ రైల్వే ముఖ్యమైన సందర్భాలలో లేదా సెలవులు/పండుగ సీజన్లలో రైలు ప్రయాణికుల డిమాండ్లను తీర్చడానికి అందుబాటులో ఉన్న వనరులను సమకూర్చడానికి ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. జనవరి నెలలో, పండుగ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాలని రైలు ప్రయాణికుల నుండి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో సంక్రాంతి పండుగ, అలాగే సెలవుల దృష్ట్యా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాయడానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. రైలు వినియోగదారుల ప్రయాణ అవసరాలను తీర్చడానికి దక్షిణ మధ్య రైల్వే వారి వారి గమ్మే స్థానాల మధ్య జనవరి నెలలో సంక్రాంతి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటివరకు జోన్ సంక్రాంతి సీజన్‌లో 188 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. మరో 178 ప్రత్యేక రైళ్లు జోనుగుండా వెళ్తున్నాయి. దీనితో మొత్తం 366 ప్రత్యేక రైళ్ల సర్వీసులు ఉన్నాయి.

ఈ రైళ్లలో ఎక్కువ భాగం రద్దీగా ఉండే సెలవు దినాలలో నడపబడుతున్నాయి. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండా ఇతర ప్రసిద్ధ గమ్యస్థానాలకు కూడా నడపబడుతాయి. ఈ రైలు సర్వీసులలో రిజర్వుడ్ కోచ్ లు అలాగే అన్ రిజర్వుడ్ కోచ్ ల మిశ్రమ కూర్పుతో అన్ని విభాగాల ప్రయాణికులకు సేవలు అందిస్తాయి. చర్లపల్లి నూతన రైల్వే టెర్మి నల్ ప్రారంభోత్సవాన్ని పరిగణలోకి తీసుకుని, ఈ స్టేషనుండి నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం మొదలైన స్టేషన్ ల వైపు 59 ప్రత్యేక రైడ్లను నడుపుతున్నారు. ఇందులో 16 జన సాధారణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం అలాగే తిరిగి చర్లపల్లి వరకు సాధారణ కోచ్ లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి. అందుబాటు రైలు చార్జీలు, సౌకర్యవంతమైన ప్రయాణం కారణంగా మధ్యతరగతి అలాగే పేద వర్గాలకు చెందిన చాలామంది ప్రజలు సాధారణ తర గతి కోచ్లలో ప్రయాణించడానికి ఇష్టపడతారు. ఈ జన సాధారణ స్పెషల్ రైళ్లు అందుబాటు ఖర్చుతో కూడిన రవాణాను అందిస్తాయి. ఈ పండుగ సీజన్ లో తమ స్వస్థలాలకు చేరుకోవడానికి అండ్ రిజర్వుడ్ సెగ్మెంట్ ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయి. అన్ రిజర్వుడ్ కోచ్లలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులు తమ టికెట్లను మొబైల్ యాప్ లో డ్యూటీ ద్వారా జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా కొనుగోలు చేసే సౌకర్యం ఏర్పాటు చేయబడింది. అదనంగా సాధారణ రైళ్లలో ప్రయాణించే అదనపు రద్దీని తీర్చడానికి, భారీ వెయిట్ లిస్టు లను క్లియర్ చేయడానికి 15 ఎక్స్ప్రెస్ రైలు అదనపు కోచ్ లతో జోడిస్తున్నారు. రైలు నెంబర్ 20833/20834 సికింద్రాబాద్ – విశాఖపట్నం – సికింద్రాబాద్ వందే భారత్ రైలుకు జనవరి 11, 2025(శనివారం) నుండి శాశ్వత ప్రాతిపదికన నాలుగు అదనపు కార్ కోచ్ లను పెంచుతున్నారు. దీని ద్వారా అదనపు ప్రయాణికులకు వసతి కల్పిస్తుంది. నర్సాపూర్ కాకినాడ విశాఖపట్నం శ్రీకాకుళం మచిలీపట్నం తిరుపతి బెర్హాంపూర్ జైపూర్ గోరఖ్పూర్ కటక్ మదురై హర్షికేరే మొదలైన ప్రముఖ ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. వీటితోపాటు జోన్ నుండి నెల్లూరు విజయవాడ రాజమండ్రి వరంగల్లు స్టేషన్ల గుండా చెన్నై, బెంగళూరు, మధురై జోన్ల నుండి వచ్చే షాలిమార్ , సంబల్పూర్, బరువుని, విశాఖపట్నం మొదలైన స్టేషన్ల కు మరికొన్ని ప్రత్యేక రైలు నడపబడుతున్నాయి. ప్రత్యేక రైళ్లలో ప్రయాణించడానికి రైలు వినియోగదారుల నుండి విశేషమైన స్పందన వచ్చింది. ఈ ప్రత్యేక రైళ్ల లో వ్యక్తుల ముందస్తు రిజర్వేషన్ గరిష్ట స్థాయిలో ఉంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ అందించే అదనపు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని అలాగే వారి ప్రయాణాన్ని సురక్షితంగా సౌకర్యవంతంగా, ఇలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి రద్దీని నిర్వహించడానికి, అలాగే అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సమీకరించడం ద్వారా ప్రయాణికులను సాఫీగా రవాణా చేయడానికి ఈ జోన్ అనేక చర్యలు తీసుకుంటుంది. జోన్ రోలింగ్ స్టాక్, రూట్, సిబ్బంది మొదలైన అందుబాటులో ఉన్న వనరులతో ప్రత్యేక రైడ్లను ప్రవేశపెట్టింది. రైళ్లను మరింత సమర్థవంతంగా నడపడానికి డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాలను క్రమం తప్పకుండా విశ్లేషించడం జరిగింది.

## పేదింటి అడబిడ్డల కుటుంబాలకు అండగా..

## కళ్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణీ

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10(ప్రజా దర్బార్):నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని మండల రైతు వేదిక నందు మండల ఆయా గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ 32 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ అనంతరం మండలానికి చెందిన ఆయా గ్రామాలకి చెందిన లబ్ధదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో, తహాశీల్దార్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ , తానూర్ పిఎస్ చైర్మన్ నారాయణరావు పటేల్ , మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు చిన్నారెడ్డి , బెల్త రోడ సర్పంచ్ సాయినాథ్ , సీనియర్ నాయకులు శివాజీ పటేల్ , కైలాష్, శేషరావ్, మారుతి ,సోమ్ నాథ్, దేవిదాస్ ఎల్లప్ప, గార్లు ఆయా గ్రామాల తాజా మాజీ, ప్రజా ప్రతినిధులు , సర్పంచులు ,ఎంపీటీసిలు, మండల నాయకులు , కార్యకర్తలు , మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు



## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కేఎన్ఆర్



ఆమనగల్ ప్రతినిధి జనవరి 10 ప్రజా దర్బార్వైకుంఠ ఏకాదశి పర్వదినాన శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులుపుత్రుడు కృష్ణ వంశీ చందర్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు దర్శన కార్యక్రమంలో అనంతరం వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం శాలువాతో సన్మానించి స్వామివారి అనుగ్రహం పొందారు అదేవిధంగా తీర్థ ప్రసాదములు అందజేశారు స్వామివారి అనుగ్రహం పొందేలా ఆశీర్వాదం పొందారు శాసనసభ్యులు స్వామివారిని కల్వుర్తి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యంగా ధన సంపదలతోఅందరూ ఉండాలని స్వామివారిని కోరారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా... ఉత్తర ద్వార దర్శనంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న-శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్,ప్రజా దర్బార్, జనవరి 10,2025: ప్రతి మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బంగారిగూడ వెంకటేశ్వర ఆలయంతో పాటు, బోథ్ నియోజకవర్గంలోని బరంపూర్ వెంకటేశ్వర ఆలయాలను సందర్శించారు.వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి దైనందిత జీవితంలో ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకోవాలని,ప్రస్తుత పరిస్థితుల్లో జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు సవాళ్ళని ఎదుర్కొని, ఒత్తిడిని అధిగమించడానికి, మానసికంగా, ప్రశాంతంగా ఉండటానికి మనకు ఆధ్యాత్మిక చింతన ఎంతగానో అవసరమని తెలిపారు.ఆ విష్ణుమూర్తి దయతో రాష్ట్ర,జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మావల మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, ప్రతాప్ కస్లాలా,రెండ్ల రాజన్న,మేకల సంజీవ్ యాదవ్, బండి నరసింహ చారి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు పంటల రైతు భరోసా తక్షణం విడుదల చేయాలి..

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి తాజా మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి..



ప్రజా దర్బార్ చొప్పదండి:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికి రైతులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు చేయకపోవడం రైతులను దగా చేయడమేనని తక్షణం రైతులకు పెండింగ్ లో ఉన్న మూడు పంటల రైతు భరోసా ఒక్కో ఎకరానికి 17,500/- చొప్పున తక్షణం విడుదల చేయాలని, నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏటా 12000/- రూపాయలు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఈ సంక్రాంతికి ఖాతాల్లో జమ చేయాలని సమగ్ర పంటల బీమా పథకం తక్షణమే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం బిజెపి కిసాన్ మోర్చా చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు తోట కోటేష్ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడు తూప్రతి రైతుకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 64 లక్షల మంది స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని 60 శాతం మంది రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి శ్రీ బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, బిజెపి పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, పట్టణ మండల రూరల్ యువమోర్చా అధ్యక్షులు చల్లా అనూష్, మొగిలి మహేష్, పెద్ది వీరేశం నాయకులు మొగిలి సారయ్య, బైరగోని కిట్టు గౌడ్, నాయకులు గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, సాదుల రమేష్, ముద్దం చందు, కార్తీక్, దామెర మధుసూదన రెడ్డి, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

## - .శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం

భూపాలపల్లి ప్రజాదర్బార్ ప్రతినిధి జనవరి 10: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం నాలుగు గంటలకి సుప్రభాతంతో స్వామివారికి ప్రత్యేక అలంకరణలో తులసీ మాల తో పూలమాలలతో అలంకరించడం జరిగింది శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారు ఉత్తర ద్వారాదర్శనం గా భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది పూజా కార్యక్రమం అనంతరం గణపురం వాస్తవ్యులైన విశ్వ భారతి విద్యాసంస్థ నిర్వాహకులు బందారపు సంధ్యారాణి యాదగిరి గౌడ్ ఆలయ అభివృద్ధికి 10116 రూపాయలను ఆలయ కమిటీకి అందజేశారు. అదేవిధంగా మార్క భద్రమ్మ రమేష్ దంపతులు ఆలయానికి 5116 ఆలయ కమిటీకి అందజేశారు. అదేవిధంగా ఆలయానికి తిప్పని జయ సారయ్య, బాలకృష్ణ చైత్ర భానుచందర్ దంపతులు ఆలయానికి బీరువా ను బహుకరించారు. అలాగే దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్ ఆలయానికి గోడ గడియారం బహుకరించారు. పూజానంతరం భక్తులకు అర్చకులు ముసునూరి నరేష్ ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలను ఇవ్వడం జరిగింది ఈ పూజ కార్యక్రమం లో ఆలయ కమిటీఅధ్యక్షులు తాళ్లపల్లి గోవర్దన గౌడ్ వడ్లకుంట నారాయణ గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి బటిక స్వామి మూల శ్రీనివాస్ గౌడ్ దయ్యాల భద్రయ్య బందారు శంకర్ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..ఒకోటగుళ్లలో..గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుల్లాలో శు



క్రవారం ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఘనపేశ్వరుడికి శ్రీ వెంకటేశ్వరుని నామాల రూపంలో అలంకరించారు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను పూజారి నాగరాజు అందజేశారు.


# పాన్ సీడ్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పాఠశాలలో వాటర్ ప్యూరిఫైడ్ ఏర్పాటు

హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, జనవరి 10 (ప్రజా దర్బార్): ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామంలో పాన్ సిడ్ ఫౌండేషన్ సౌజన్యంతో పాఠశాలలోని ఒక లక్ష 50 వేల విలువ చేసే వాటర్ ప్యూరిఫైడ్ ను సీడ్ ఆర్గనైజర్ సుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రాములు పాన్ సీడ్ ఫౌండేషన్ వరంగల్ ఇన్చార్జ్ హేమంత్ కుమార్ కరీంనగర్ ఇన్చార్జ్ తరుణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాన్ సీడ్ కంపెనీ ప్రారంభించి 50 సంవత్సరాల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్ల సరోజనవాగన్న. మాజీ ఉపసర్పంచ్ చుక్క రవి. చర్లపల్లి రాజు. లాదేళ్ల తిరుపతి సుక్క తిరుపతి. ప్రధానోపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాచారం లో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

– నాచారం, 10 జనవరి, ప్రజాదర్బార్ ప్రతినిధి : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా నాచారం హెచ్ ఎం టి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవా లయం లో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా నాచారం హెచ్ఎంటి నగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి, మరియు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతులు మరియు మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఉత్తర ద్వారం గుండా వెళ్ళి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి ని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.



## ఆర్టియే కార్యాలయం లో ముగ్గుల పోటీ.



హనుమకొండ ప్రజాదర్బార్ జనవరి 10:మహిళలకు ఎంతో ఇష్టమైన ముగ్గులతో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఆర్టిఏ కార్యాలయంలో రంగురంగుల ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ తెలియ జేశారు.సంక్రాతి పండుగను రోడ్డు భద్రతా మాసో త్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆర్టియే కార్యాలయం లో మహిళలకు ముగ్గుల పోటీల ను నిర్వహించారు. ఈ పోటీలలో ఈ ముగ్గులలో ఒక్కో ముగ్గు ఒక్కొక్క భద్రతా నియమాన్ని సూచిస్తు న్నాయ అనే విధంగా మహిళలు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. మద్యం సేవించి వాహనం నడపకూ డదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సీటు బెల్ట్ ధరించడం,అతివేగం హానికరం వంటి భద్రతా నియమాలు సూచిస్తూ ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన మొదటి, ద్వితీ య,తృతీయ బహుమతులు మౌనిక, సంయుక్త, అనిత లకు , పోటీలో పాల్గొన్న అందరికి కన్సలేషన్ బహుమతులు కమీషనర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరికి జీవిత భద్రత లాంటిదని భద్రత నియమాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్లలోకి సురక్షితంగా చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యంవిఐ లు రమేష్ రాతోడ్, వేణుగోపాల్, కిషోర్ బాబు, ఏయంవిఐ లు ఉ దయ్,శ్రావ్య లు ఇతర సిబ్బంది రామకృష్ణ, నర్మద, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు..

ప్రజా దర్బార్ చొప్పదండి:పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులు వేశారు అనంతరం ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు అనంతరం విద్యార్థులు భోగిమంటల చుట్టు నృత్యం చేస్తూ సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పానీయాలను నిర్మూలిద్దాం


# యువత జీవితాలను కాపాడుదాం


**- వ్యాసరచన పోటీలు-గెలుపొందిన వారికి బహుమతులు - ప్రజలలో అవగాహన కల్పించడానికి విద్యార్థుల చేత గ్రామంలోని ప్రధాన కూడలిలలో భారీ ర్యాలీ**

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 10(ప్రజా దర్బార్): మాదకద్రవ్యాల నిర్మూలన–ఆత్మహత్యలను అరికడదాంఅనే అంశంపై వ్యాసరచన పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతుల అందజేతసోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి విద్యార్థులలో మాదకద్రవ్యాల వల్ల వచ్చే ప్రమాదాలు, అనారోగ్యాల గురించి వివరించారు. గంజాయి, గుట్కా, సిగరెట్, ఆల్కహాల్ వంటి మత్తు పానీయాలకు యువత ఆసక్తి చూపినట్లయితే వారి భవిష్యత్తు అంధకారమయ్యే అవకాశం ఉందని, కిడ్నీలు, కాలేయము, గుండె, ఊపిరితిత్తులు, మెదడు ఇలా అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుందని, కుటుంబీకులకు ఆర్థిక ఇబ్బంది పెట్టిన వాళ్ళం అవుతామని, తల్లిదండ్రులు కష్టపడి సంపాదిం చిన డబ్బులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని, చివరికి మన ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. మనకేమన్నా అయితే తల్లిదండ్రులు తట్టుకోలేరనే చేయాలని విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. కష్టాలు సుఖాలు అనేవి జీవితంలో వస్తూ వెళ్తూ ఉంటాయని, ఎప్పుడు కష్టాలే ఉండవని వాటిని అధిగమించేటటువంటి ప్రయత్నం చేయాలని, ఆత్మ హత్యలు సమస్యలకు పరిష్కారం కాదని, ఆత్మహత్య లవల్ల కుటుంబం వీధిపాలవుతుందని తెలియజేశారు నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ కవిత్వాల రూపంలో, పద్యాల రూపంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై, మత్తు పానీయాలపై వాటి వల్ల వచ్చే ప్రమాదాల గురించి చాలా చక్కగా వివరించడం జరిగింది. బైంసా మండల వర్కింగ్ కమి టీ చైర్మన్ భామిని మహేందర్ రెడ్డి విద్యార్థులకు ఒక లక్ష్యానికి ఏర్పరచుకొని ఆ లక్ష్యసాధన దిశలో ప్రయాణించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేయడము జరి గింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు నరసింహాచార్యులు ఎస్ జె డబ్ల్యూహెచ్ ఆర్ సి ప్రతినిధులు మా పాఠశాలకు విచ్చేసి చక్కని అవగాహన సదస్సు నిర్వహించినందుకుగాను, పాఠశాల సిబ్బంది తరపున ధన్యవాదములు తెలియజేస్తూ ప్రతినిధులకు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఆమనగల్లో వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న భక్తులు





ఆమనగల్ ప్రతినిధి జనవరి 10 ప్రజా దర్బార్: ఆమనగల్ మండలంలోని లోని పట్టణంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన వెంకటేశ్వర స్వామి భక్తులు ఆనందాలతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు స్వామివారు ప్రధాని అర్చకులు కిట్టయ్య గారు స్వామివారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించి భక్తులకు స్వామివారి దర్శనం ఇచ్చారు వైకుంఠ ఏకాదశి నాడు మహిళలు ప్రత్యేక శ్రద్ధతో స్వామివారిని దర్శించుకున్నారు కావున ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు

# రైలు కార్యకలాపాల నిర్వహణ లో భద్రతపై సమీక్ష నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

- శుక్రవారం సికింద్రాబాద్ లోని రైలు నిలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం
- సమావేశంలో పాల్గొన్న అదనపు జనరల్ మేనేజర్ అగర్వాల్, వివిధ శాఖల ప్రధానాధిపతులు, ఆరు డివిజన్ల డీ.ఆర్.ఎం.లు







(ప్రజాదర్బార్ హైదరాబాద్):దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం (10-01-2025 న) సికింద్రాబాద్ రైలు నిలయం లో రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిమధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, వివిధ శాఖల ప్రధాన అధిపతులు,6 డివిజన్ ల( సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్) డివిజనల్ రైల్వే మేనేజర్ లు (డి.ఆర్.ఎం లు) పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లో రైలు కార్యకలాపాల భద్రతపై జనరల్ మేనేజ ర్ సమీక్ష నిర్వహించారు. ట్రాక్ మైంటెనెన్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైళ్ల సమయపాలనను కచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జోన్ అంతట నిర్మాణంలో ఉన్న స్థలాల్లో సరైన లైటింగ్, సైన్ బోర్డులు తదితర అన్ని భద్రత మార్గదర్శకాలను పాటించాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు. అన్ని క్రాసింగ్ లు, రైలు పట్టాలపై ఉన్న పాయింట్ల వద్ద అనుసరించాల్సిన భద్రతాపరమైన జాగ్రత్తలపై చర్చించారు. సంబంధించి సిబ్బంది అందరిని ఈ భద్రత డ్రైవ్ లో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సెంట్రింగ్ చేసేటప్పుడు యార్డుల వద్ద చిన్న చిన్న సంఘటనలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఏసీ కోచ్ లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు, ట్రాక్ మైంటైనెర్లకు సంబంధించి రైలు అప్రోచ్ హెచ్చరిక పరికరాలు, ఎస్ అండ్ టి పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల నభ్యత గురించి అధికారులు వివరించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి భద్రతకు సంబంధించిన అన్ని/ అవసరమైన పరికరాలను తగినంత నిల్వలను ఉంచడానికి చురుకైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని అధికారులను ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే ద్వారా "పయనీరింగ్ ప్రోగ్రెస్"-ఇన్నోవేషన్ స్పై బుక్ లెట్ ను విడుదల చేశారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని వివిధ శాఖలు, డివిజన్ లు రూపొందించి అ మలు చేసిన ఆవిష్కరణలను ఈ బుక్లెట్ హైలెట్ చేస్తుందని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ లు కార్యకలాపాలను పెంచడానికి అలాగే జోన్ పరిధిలో పనితీరులో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సహాయపడ్డాయని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. భారతీయ రైల్వేలు, దక్షిణ మధ్య రైల్వేలో రోజువారి పనిలో అమలు చేయాల్సిన ఆవిష్కరణల వినియోగంపై ఈ బుక్లెట్ వివరణ ఆత్మక సమాచారాన్ని అందిస్తుంది అని తెలిపారు.

# నేటి నుంచి20 కోచ్ లతో సేవలను అందించనున్న విశాఖపట్నం - సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్

- ఈ రైలులో సీట్ల సామర్థ్యం 1128 నుంచి 1440 కి పెంపు - 2023 జనవరి 15(సంక్రాంతి పండుగ రోజున) ప్రధాని నరేంద్ర మోడీ జండా ఊపి ప్రారంభించిన విశాఖపట్నం -సికింద్రాబాద్ - విశాఖపట్నం రైలు ఇది

(ప్రజాదర్బార్ హైదరాబాద్):భారత ప్రధాని నరేంద్ర మోడీ 2023, జనవరి 15 (సంక్రాంతి పండుగ రోజున) జెండా ఊపి ప్రారంభించిన విశాఖపట్నం-సికింద్రాబాద్- విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ఇకముందు 20 కోచ్ లతో సేవలను అందించనుంది. గతంలో ఈ రైలు 16 కోచ్ లతో 1,128 ప్యాసింజర్ల సామర్థ్యంతో సేవలు అందించింది. అయితే ఈ రైలు నేటి నుంచి అనగా జనవరి 11, 2025 నుంచి మెరుగైన 1414 ప్యాసింజర్ లో సామర్థ్యంతో 20 కోట్ల సవరించిన కూర్పుతో నడుస్తుందని రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. రైలు నెంబర్ 20833/20834 విశాఖపట్నం- సికింద్రా బాద్- విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారం భంలో 16 కోచ్ ల కూర్పు తో ప్రవేశపెట్టబ డింది. ఇందులో రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ అలాగే 14 చైర్ కార్లు ఉన్నాయి. సాధారణ సేవలను ప్రవేశపెట్టినప్పటి నుంచి, రైలు స్థిరంగా 130 శాతం కంటే ఎక్కువ డిమాండ్ తో నడుస్తోంది. ఈ రైలుకు పెరిగిన విశేషమైన డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని, రైల్వేలు ప్రస్తుతం ఉన్న రైలు రేకును మరో నాలుగు అదనపు కోచ్‌లతో పెంచాలని నిర్ణయించింది. దీనికి అనుగుణం గా, ఈ రైలును 2025, జనవరి 11, శనివారం నుం చి ప్రస్తుత 16 కోచిల సామర్థ్యానికి బదులుగా 20 కోచ్ ల సామర్థ్యంతో సేవలను అందించనుంది. నూతన సవరించిన కోర్టులో 1336 మంది ప్రయాణికుల సామర్థ్యంతో 18 చైర్ కారు లు ఉంటాయి. (అంతకుముందు 14 కోచ్ లతో 1024 సామర్థ్యంతో ఉండేవి). అంతేకాకుండా 104 మంది ప్రయాణికుల సామర్థ్యంతో 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ ఉండి మొత్తం 20 కోచ్‌లలో 1440 మంది ప్రయాణికుల సామర్థ్యం తో సేవలను అందించనుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మరో నాలుగు కోట్ల జోడింపుతో వందే భారత్ రైలు సర్వీసు ప్రయాణం మరింత మంది ప్రయాణికులను చేరుకోగలదని తెలిపారు.పండుగ సీజన్ లో కోచ్‌లా పెంపుదలకుండా సకాలంలో ఒక అదనపు అంశమని, సంక్రాంతి పండుగ రద్దీ సమయము లో ఎక్కువ మంది ప్రజలు తమ స్వస్థనాలకు వెళ్లి పండగ జరుపుకోగలరని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు.

